# పత్రికా ప్రకటన

## కనువిందు చేసిన నృత్యాలు

### వియంఆర్డిఏ బాలల పోటీలకు భారీగా తరలి వచ్చిన విద్యార్ధులు

వియంఆర్డిఏ, నవంబర్ 9: వియంఆర్డిఏ ఆధ్వర్యం లో శనివారం గురజాడ కళాక్షేత్రం లో నిర్వహించిన బాలల పోటీలలో జానపద, సెమీ క్లాసికల్ నృత్యాలతో విద్యార్ధులు కనువిందు చేశారు. పోటా పోటీగా జరిగిన ఈ నృత్యాలలో పలు పాఠశాలలు, నృత్య అకాడమీల నుండి సుమారు వేయి మంది బాలలు తమ ప్రతిభను చూపారు. వియంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు కుటుంబ సభ్యులతో కలసి ఆద్యంతం వీక్షించారు. బాలల ప్రాంగణం, లో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలకు బాలలు క్యూ కట్టారు. విశాఖ అందాల పై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విశాఖ పర్యాటకాన్ని కళ్ళకు కట్టేలా చిత్రలేఖనం చేశారు. సోషల్ మీడియా దాని ప్రభావం అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు పెద్ద సంఖ్య లో పిల్లలు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో నిర్వహించిన ఆరు అంశాల పోటీలలో విజేతలకు నవంబర్ 14న బాలల ప్రాంగణం లో మధ్యాహ్నం 3 గంటల నుండి జరిగే బాలల దినోత్సవ కార్యక్రమం లో అతిధుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయడం జరుగుతుందని వియంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని అన్నారు. ఈ కార్యక్రమం లో వియంఆర్డిఏ సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, విభాగాధికారులు ఎస్.ఈ రామ్మోహన్ రావు, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరి ప్రసాద్, ప్లానింగ్ అధికారులు తదితరులు హాజరైనారు.

జారీ: పి. ఆర్.ఓ, వియంఆర్డిఏ